శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

నాడు చెత్త పై పన్ను నేడు చెత్త నుంచి సంపాదన..

చంద్రబాబు విజనరీ లీడర్
పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
నెల్లూరుకు ఎయిర్ పోర్టు చాలా అవసరం : ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త బిపిసిఎల్, ఇండోసోల్ లాంటి భారీ పరిశ్రమలు తాను ప్రాతినిధ్యం వహించే నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి రాక సందర్భంగా కందుకూరు తిలీది యార్డులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ బిపిసిఎల్, ఇండోసోల్ రాకతో జిల్లాలో వేలాది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. చెత్త పై పన్ను వేసే దుర్మార్గపు పాలన అంతరించి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో చెత్త నుంచి సంపద సృష్టించే ప్రభుత్వం వచ్చిందన్న ఎంపి వేమిరెడ్డి గారి మాటలతో సభకు హాజరైన ప్రజానీకం కరతాళ ధ్వనులతో ప్రతిస్పందించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంతో పాటు సంపద సమకూరుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు విజనరీ లీడర్ అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. నెల్లూరు కు ఎయిర్ పోర్ట్ అవసరమన్న విషయాన్ని సిఎం చంద్రబాబు నాయుడు గారికి గుర్తు చేస్తూ దగదర్తి విమానాశ్రయ నిర్మాణం పై దృష్టి సారించాలని కోరారు.

పార్టీ కోసం కష్టపడ్డ ఏ కార్యకర్తను విస్మరించను

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : టిడిపి సీనియర్ కార్యకర్త పరవత్తూరు రమణయ్య కుటుంబ సభ్యులకు 66 వేల 713 రూపాయల దిలీలినీ చెక్కు అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.దంపూరు పంచాయతి వార్డు మెంబర్ పరవత్తూరు రమణయ్య మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె నివాసంలో టిడిపి సీనియర్ కార్యకర్త రమణయ్య కుటుంబ సభ్యులకు 66వేల 713 రూపాయల విలువచేసే CMRF చెక్కు అందచేశారు. రమణయ్య కుటుంబ సభ్యులకు అవగాహన లేక సకాలంలో CMRFకు దరఖాస్తు చేసుకోలేకపోయినా మానవతా దృక్పథంతో దిలీలినీ దరఖాస్తును ఆమోదించిన అధికారులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్ట పడ్డ ఏ నాయకుడిని కానీ.. ఏ కార్యకర్తను విస్మరించే పరిస్థితే వుండదని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో విడవలూరు టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కొమ్మి శ్రీధర్ నాయుడు, అడపాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటిపై ప్రత్యేక ధృష్టి సారించాలి

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : రానున్న వేసవి సందర్భంగా తలెత్తే తాగునీటి సమస్యలను పూర్తిస్థాయిలో అధిగమించేలా సంబంధిత మండలాల్లో ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు అప్రమత్తంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. వీపీఆర్ నివాసంలో శనివారం కోవూరు నియజకవర్గ పరిధిలోని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ ప్రాంతంలోనైనా బోర్లు సమస్యలు ఉంటే పంచాయతీ సర్పంచ్‌లతో మాట్లాడి ఎప్పటికప్పుడు అవి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు సంబంధించిన మోటార్ల రిపేర్లు ఏమైనా ఉంటే వాటిని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలన్నారు. వేసవిలో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను స్థానిక అవసరాలకు అనుగుణంగా ఒక ప్రణాళికబద్ధంగా వినియోగించాలన్నారు. ఇటీవల కాలంలో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ క్లీరింగ్ విషయంలో ఫిర్యాదు వస్తున్నాయని,దీనిని దృష్టిలో పెట్టుకుని సర్పంచ్, పంచాయతీల కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో వేసవి కాలంలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే 24 గంటల్లో పరిష్కారం అయ్యేలా సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ఆయా మండలాల్లోని సర్పంచ్‌లు, పంచాయతీల కార్యదర్శులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పరుచుకుని సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సురక్షిత తాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేలా తమవంతు చర్యలు తీసుకుంటామన్నారు. డీఈ ఎం. శ్రీనివాసులు, ఐదు మండలాల ఏఈలు ఎం. కృష్ణ చైతన్య, ఎం. జగదీష్ బాబు, ఆర్,. హరికృష్ణ, కె. కార్తీక్, టీవీ హరిత, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నేతలు, బెజవడ వంశీకృష్ణారెడ్డి ఆర్. వీరేంద్రనాయుడు, డి. హరికృష్ణ, మల్లారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, జనసేన నేత శ్రీనివాసులు రెడ్డిలు ఉన్నారు.

ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్‌కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణానికి విచ్చేసిన సందర్భంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ ప్రాం గణము వద్ద నెల్లూరు నగరపాలక సంస్థకమిషనర్,కందు కూరు మున్సిపల్ స్పెషల్‌ఆఫీసర్ ఎం.సూర్యతేజ మర్యాదపూర్వకముగా ముఖ్యమంత్రిగారిని కలిశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కావలి ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును టిఆర్ఎస్ ప్రభుత్వ కళశాల ప్రాంగణంవద్ద కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కలిశారు. వెంటనే ముఖ్యమంత్రి "ఎలా ఉన్నావు కావ్య కృష్ణారెడ్డి... కావలి నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నావు శభాష్" అని కావ్య భుజంతట్టి ఆప్యాయతగా నవ్వుతూ కొనియాడారు. ఈ సన్నివేశం బాగా వైరల్ అయింది.

బంగారు చీరతో అమ్మవారు

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : .శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిదేవస్థానంలో 16వ ప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా శనివారం అమ్మవారు బంగారు చీరతో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పల్లకి సేవ, ఊయల సేవ కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవంలో పాల్గొన్న వారికి ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు చిన్ని వెంకటసుబ్బయ్య, బి. లోకేష్, సంయుక్త కార్యదర్శులు సీహెచ్ సత్యనారాయణ, కె. సుభాష్, జాయింట్ కోశాధికారి ఎం. సంపత్, భక్తులు ఉన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వేమిరెడ్డి

నెల్లూరు, ఫిబ్రవరి15,ప్ర భాతవార్త-వైద్యం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భా గంగా కందుకూరు కి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శని వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశాడు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర లక్ష్యం : సీఎం చంద్రబాబు

- మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంది
- స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా నేను స్వయంగా మీ దగ్గరికి వచ్చా
- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన చంద్రబాబు
- కందుకూరు పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీ తీర్చిదిద్దాలి ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త నాతో కలిసి రండి రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరు విచ్చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఏపీని స్వచ్ఛ ఆంధ్రగా చేయాలని సంకల్పించామని పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు ప్రతి ఒక్కరూ కేటాయించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. కందుకూరులో చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరి ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్తులతో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని అన్నారు. కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని ముఖ్యమంత్రి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమి సంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ నెలలో ఒక్క రోజు పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ కోసం తప్పకుండా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రంగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్క రోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు వీలుగా కృషి చేయాలని కోరారు. తాము నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడ బిడ్డల జోలికి వస్తే వదిలి పెట్టమని హెచ్చరించారు.గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకు పోయింద ని, అక్టోబర్ 2నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్ శాఖకు నేరుగా అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు వీలుగా కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపదను సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు. వైకాపా దుర్మార్గపు పాలన కారణంగా నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడిం చారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ఉమ్మడి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాన్ని పరుగులు ఎట్టించాలనే సంకల్పం ఉన్నామన్నారు. ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, ప్రజల అభిప్రాయం ఏమిటో త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మత్తులకు రూ.1600 కోట్ల మేరకు కేటాయించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్న ఆలోచనలతో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. అంతకు ముందు కందుకూరు చేరుకున్న సీఎంకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ వెనుక బడిన ప్రాంతమైన కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని, కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని, రాళ్లపాడు రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేయాలని, ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తో బాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించడంలో ఆరోగ్యం : ఎమ్మెల్యే

కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 15, ప్రభా తవార్త ప్రజలు వారి ఇంటిలో పరిసరాల పరిశుభ్రత పై శ్రద్ధ చూపినట్లుగా అందరూ పరిశుభ్రంగా ఉం డాలి ఆరోగ్యంగా ఉండాలని కోవూరు శాసన సభ్య లు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా మండలం నార్త్ రాజుపాలెంలో అధికారులు, నాయకులు, కార్య కర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. బజార్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్ర హానికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పూలమాల వేసి, ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. భారీ మానవ హారంలో ఏర్పడి పర సరాల పరిశుభ్రతకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మా ట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములై పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచిం చారు. పరిశుభ్రత అనేది ఒక రోజుతో అయిపోయే కార్యక్రమం కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాకారమవుతోందన్నారు. పరిసరాల పరిశుభ్రత యొక్క అవశ్యకత తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా పాత్ర కీలకమన్నారు. మన ఇంటిని, మన ఊరిని, మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి నెల లో మూడో శనివారం ప్రత్యేకంగా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటఉంది. ఆరోగ్యం ఉన్న చోట సంతోషం, సంపద రెండూ ఉంటాయన్నారు. స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని, ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతపై మహిళలు చొరవ తీసుకోవాలని కోరారు. స్థానిక సమస్యలపై ప్రజలనించి వినతి పత్రాలు స్వీకరించిన పెన్షన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించి స్థానిక సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకముందు ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు, మహిళలు శాలువాలు కప్పి సత్కరించి పూల మొక్కలను అందజేశారు. ఇన్చార్జి తహశీల్దార్, ఎంపిడిఓ సుబ్బారావు, మాజీ జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు మందపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరకట మల్లి కార్జున్, బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవోలు సత్యం రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి కొమ్ము శ్రీధర్ నాయుడు, తువ్వారా ప్రవీణ్ కుమార్, మందపాటి రమణారెడ్డి, దువ్వూరు సునీల్ కుమార్ రెడ్డి, జీవన్ శేఖర్ రెడ్డి, కొండూరు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కోవూరు వెంకీ, సిద్ధార్థ, బండి కిరణ్, భూలోకం విజయకుమార్, పంది శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ రెడ్డి హౌసింగ్ ఏఈ ముక్తార్‌భాష,ఏఈసురేష్, విద్యుత్ శాఖ ఏడి వెంకటేశ్వరరావు, ఏపిఎం కృష్ణవేణి, వ్యవసాయ అధికారిణి సిహెచ్‌శ్రీలక్ష్మి, అంగన్‌వాడి సూపర్వైజర్లు ఎస్. నిర్మల, టి. నాగభూషణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి నియోజకవర్గ సమస్యల వినిపించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- కందుకూరుపై ముఖ్యమంత్రి వరాల జల్లు
- 1800 ఎకరాల భూ సమస్యకు మోక్షం
- మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50కోట్లు మంజూరు
- కందుకూరు నియోజకవర్గానికి స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన

కందుకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వంరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్వర్ణ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే పలు సమస్యలను ప్రస్తావించారు. కందుకూరులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, రోడ్ల విస్తరణ చేపడితే వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ప్రత్యామ్నాయంగా కందుకూరు పట్టణానికి ఉత్తరం వైపు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విన్నవించారు. కందుకూరు మున్సిపాలిటీకి 2007 తర్వాత ఎన్నికలు జరగకపోవడం వల్ల నిధులు పెద్దగా రావడం లేదని సీఎం దృష్టికి తెచ్చారు. కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. కందుకూరు చుట్టుపక్కల నాలుగు గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. రైతులకు చెందిన సుమారు 18 వందల ఎకరాలు, గర్భ కండ్రికగా రికార్డుల్లో ఉన్నాయని, దాని వల్ల భూముల అమ్మకాలు కొనుగోలు జరగడం లేదన్నారు. క్రయ విక్రయాలు లేక రైతులు నష్టపోతున్నారని, కనీసం ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వెంటనే ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు సంబంధించి సోమశిల నుంచి నీరు వచ్చే గొట్టిపాటి కొండపనాయుడు కెనాల్‌ను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ పరిదిలో ప్రవహిస్తున్న ఉప్పుటేరు, మన్నేరు, పాలేరు నదులపై చెక్ డ్యామ్‌లు నిర్మించడం ద్వారా నీటిని పొలాలకు మళ్లించవచ్చని, ఆ దిశగా నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లా నుంచి విడదీసి నెల్లూరు జిల్లాలో కలపడాన్ని ఎమ్మెల్యే గుర్తు చేస్తూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలోని ఉంచాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చంద్రబాబునాయుడును కోరారు. అలాగే కందుకూరు రూరల్ మండల పరిధిలోని గ్రామాలకు రామతీర్థం నీటిని సరఫరా చేసేలా కొత్త పథకం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇంకా పలు సమస్యలపై ఎమ్మెల్యే విన్నవించారు. కందుకూరు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రస్తావించిన అంశాలలో భూ సమస్య కందుకూరు చుట్టుపక్కల వెంకటాద్రిపాలెం, దూబగుంట, ఎర్రగుంటపాలెం, మహదేవపురం, గ్రామాల్లోని 1800 ఎకరాల భూమి, చాలా సంవత్సరాలుగా గర్భకండ్రిక భూములుగా రికార్డులలో నమోదైంది. దాని వల్ల భూముల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. ఆర్థిక ఇబ్బందులతో భూమి అమ్ముకోవాలనుకున్నా కుదరక రైతులు అగచాట్లు పడుతున్నారు. భూ సమస్యలను పరిష్కరించాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సదరు భూములను ఆన్‌లైన్‌లో గర్భకండ్రిక భూముల నుంచి తొలగిస్తూ జీవో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, రోడ్లు, సైడు కాలువల నిర్మాణం తదితర అభివీద్ది పనులు, మౌలిక వసతులు కోసం కనీసం 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. నిరుద్యోగ యువతకు మేలు జరిగే కందుకూరులో స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు కూడా సీఎం ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గంను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే విషయంలో ముఖ్యమంత్రి పునర్విభజన అంశంపై కొన్ని సమస్యలు ఉన్నాయని చెబుతూ వీలైనంత త్వరగా ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలియజేశారు. అలాగే రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్ రిఫైనరీకి సంబంధించి భూ సేకరణ విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రైతులు మంచి మనసుతో ముందుకు వచ్చి పరిశ్రమల కోసం భూములు ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. చివరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపిన ముఖ్యమంత్రికి 4 గ్రామాల రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మూడో శనివారం పురస్కరించుకోని నారాయణపురం గ్రామ పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు " సోర్స్-రిసోర్స్ " అనేది ఈ నెలలోని థిమ్ అని మార్చి నెలలో మరోక థిమ్‌తో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ముందుగా పాఠశాలలో అందరిచే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ ప్రతిజ్ఞ చేయించి పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటి వారు తమ పరిసరాలను శుభ్రం చేసుకొని స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో మీవంతు భాగస్వామ్యం అందించాలని గ్రామస్తులను కోరారు. ఈకార్యక్రమంలో టీచర్ తుమ్మల కల్పన విద్యాకమీటి చైర్మన్ ,మోర్ల గోవర్ధన్,స్వీపర్ నాగమణి, మిండ శీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

యిసుక, సిమెంటు కొరతతోఆగిన మనబడి-మనభవిష్యత్తు పనులు

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : యిసుక, సిమెంటు కొరతతో ఆగిన మనబడి-మనభవిష్యత్తు పనులని పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ వి.కల్లయ్య, వైస్ ఛైర్మన్ సి.సుభాషిణి, కమిటి సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కావలి పట్టణ శ్రీపొట్టిశ్రీరాములు ఉన్నతపాఠశాలలో గతంలో నాడు-నేడు కింద దాదాపు 90లక్షల రూపాయలవరకు ఎనిమిది తరగతి గదుల నిర్మాణం జరుగుతుంది. అయితే, మార్బుల్‌పనులు, ఇతర పనులు చేయడానికి గత 6నెలల నుంచి యిసుక, సిమెంటు అందుబాటులో లేకపోవడంతో మనబడి - మనభవిష్యత్తు పనులు ఆగిపోయాయని వారు వాపోయారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలియచేసినా కాలయాపన చేస్తున్నారే తప్ప పనులు జరిగేలా చర్యలు చేపట్టడంలేదన్నారు. అయితే, పాఠశాలలో ఉన్న గ్రాంటునుండి కొనుగోలు చేయడానికి వీలులేనందున ప్రభుత్వమే యిసుక, సిమెంటును సరఫరా చేయాలని వారు కోరారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మనబడి-మనభవిష్యత్తు పనులు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని వారు సమావేశం ఏర్పాటుచేసి తీర్మానించారు.

ముగిసిన పోషణ్‌భీపడాయిబీ శిక్షణా తరగతులు

ఆత్మకూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలో గత మూడు రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్‌భీ-పడాయిభీ శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సునీలత మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు 13,14,15 తేదీల్లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో 0-6 సంవత్సరాల పిల్లల పోషణ స్థాయిని మెరుగు పరచాలని, తల్లులకు గృహ సంద ర్శనల ద్వారా తమ పిల్లల పెరుగుదల గురించి తెలియజేయాలని , అంగన్‌వాడీ కే ంద్రాల ద్వారా అందించే బాలామృతాన్ని చిన్నారులకు ఏవిధంగా పెట్టాలో తెలియజేయాలని, పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపాలని, మొదటి 6నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపాలని తెలియజేయాలన్నారు. బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో పాటించాల్సిన పద్ధల గురించి తెలిపామన్నారు. 3-6 సంవత్సరాల పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు అధిక సంఖ్యలో వచ్చేలా చూడాలన్నారు. ప్రతినెల నిర్వహించే ఇసిసిఇ డేను సక్రమంగా నిర్వహించి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే ఆట, పాటల గురించి , కేంద్రంలో ఉండే ఆటవస్తువులను , టిఎల్ఎంలను ప్రదర్శించి తెలియజేయాలని, తమ చిన్నారులు చేసే అభివృద్ధులను,నైపుణ్యాలను వెలికితీసి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించేలా చూడాలన్నారు. దాంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో బలోపేతమవుతాయన్నారు. అదే విధంగా మూడవరోజు వికలాంగుల చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించే సేవల గురించి తెలియ జేయా లన్నారు. ఈ మూడురోజులు ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల్లో నవచేతనలో 0-3 సంవత్సరాల చిన్నారు లగురించి, 3-6సంవత్సరాల పిల్లలకు ఆధారీషీలా గురించి ప్రత్యేక శ్రద్ధతో కార్య క్రమాలను నిర్వహించాలని తెలిపారు. పోషణాస్థాయి, ప్రీస్కూలు కార్యక్రమాలపట్ల అవగాహన పెంచుకొని అంగన్‌వాడీ కే ంద్రాలను బలోపేతం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా సూ ర్‌వైజర్లు నారాయణమ్మ, రత్నమ్మ, సురేఖలు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

కలువాయి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రతపై ప్రజల అవగాహన పెంచుకోవడం స్వచ్ఛంధ్ర,స్వచ్ఛదివస్ కార్యక్రమాం యొక్క ముఖ్య ఉద్దేశమని ఇఒపిఆర్‌డి రమేష్‌బాబు తెలిపారు.ప్రతి నెల మూడో శనివారం మండలంలో నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చిన్న గోపవరం నందు కార్యక్రమం నిర్వహించారు. పంచాయి తీలో సామాజిక మరుగుదోడ్డిని సర్పంచ్ ఓబులమ్మ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండలం రిసోర్స్ కో ఆర్డినేటర్ పార్లపల్లి సునీల్,కార్యదర్శి శివనాగేంద్ర, నాయకులు టి .సుధాకర్‌రెడ్డి,రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని తెలుగు రాయిపురం ఎంపిపి పాఠశాల నందు స్వచ్ఛంధ్ర,స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు జి.వి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఖజానా కార్యాలయం ఆవరణంలో స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

నెల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త - కలెక్టరేట్ : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే కార్యక్రమంలో జిల్లా ఖజానా కార్యాలయంలో డి. గంగాద్రి ఉపసంచాలకులు సూచనల మేరకు జిల్లా ఖజానా శాఖ సిబ్బంది మొత్తం కలిసి కార్యాలయ ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర చేయడం జరిగింది. పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ నివసిస్తున్న ప్రదేశాలలో గాని వారు పనిచేస్తున్న కార్యాలయంలో గాని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

కలెక్టరేట్‌లో స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

నెల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త - కలెక్టరేట్ : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓ ఉదయ్ భాస్కర్ సూచనలు మేరకు కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర చేయడం జరిగింది. గాంధీ విగ్రహానికి పూలమాల, డిఆర్‌ఓ ఉదయ భాస్కర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన రోడ్డుకు శంకుస్థాపన

దగదర్తి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త : దగదర్తి మండలం మారెళ్ళపాడు గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు అప్పాని తిరుపాల్, శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టెంకాయ కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభమైన రెండోవిడత ప్రయోగపరీక్షలు

నెల్లూరు,ఏప్రిల్15 ప్రభాతవార్త-విద్య : జిల్లావ్యాప్తంగా శనివారం ఇంటర్ విద్యార్థులకు రెండో విడత ప్రయోగపరీక్షలు ప్రారంభమైయ్యాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగినపరీక్షల్లో 2874 మంది హాజరు కావాల్సి ఉండగా 2803మంది హాజరైయ్యారు. 71మంది గైర్హాజరైయ్యారు. అలాగే మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన పరీక్షల్లో 2148 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2071 మంది హాజరైయ్యారు. 37మంది గైర్హాజరైయ్యారు. ప్రరీక్షల నిర్వహణలో అవకతవకలను జరుగకుండా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరుశ్రీనివాసులు 4 కేంద్రాలను, జిల్లా పరీక్షల కమిటీ 15 కేంద్రాలను తనిఖీచేశారు.ఈ సందర్భంగా ఆర్ఐఓ శ్రీనవాసులు మాట్లాడుతు జిల్లాలో మెత్తం ప్రయోగ పరీక్షలు 19వ ఏదీకి పూర్తి కానున్నాయన్నారు. బోర్డు నిబందనల మేరకు ఈ ప్రయోగపరీక్షలు నిర్వహించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. అందరూ అధికారులు కలసికట్టుగా ఈ పరీక్షల నిర్వహణను విజయవంతం చేయ్యాలన్నారు. అవకతవకలను పాల్పడినే ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఈసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీసవేతనం 26 వేలు చెల్లించాలి సిఐటియు డిమాండ్

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : అంగన్‌వాడీలకు కనీసవేతనం 26 వేలరూపాయలు చెల్లించాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. శనివారం కావలి సిఐటియు కార్యాలయంలో కరపత్రాలను విడుదలచేశారు. సిడిపిఓ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రెహెనాబేగం, గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్యలు మాట్లాడారు. ఎపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపుమేరకు ఈ నెల 17వ తేది జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిందని అప్పటినుండి అంగన్‌వాడీలో పోరాటాలు చేస్తున్నా న్యాయమైన సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. జీతాలు తక్కువ, పనిభారం ఎక్కువ, సక్రమంగా మెనూ బిల్లులు రావడంలేదన్నారు. మెనూ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ల అద్దెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. గ్రాడ్యుటీ అమలుచేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు కె.సుభాషిణి, కె.విజయలత, జయంతి, ప్రభావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

బిట్రగుంట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న పోషణ్ బీ పడయీ బీ శిక్షణ ముగింపు కార్యక్రమం లో శనివారం కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సౌజన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అమలవుతున్న పలు పధకాలు గురించి వివరించారు. ప్రధానంగా గర్భవతుల పోషణ, పిల్లల ప్రీస్కూల్, రక్తహీనత, విబిన్న ప్రతిభావంతులకు అందే సౌకర్యాలు గురించి కార్యకర్తలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం సిద్ధేశ్వరం బైరవకోనకు ప్రత్యేక బస్సు ఏర్పాటు- డీఎం

ఉదయగిరి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ఉదయగిరి పరిసర ప్రాంతాల్లో ప్రముఖ శైవ క్షేత్రాలైన సిద్ధేశ్వరం, బైరవకోనకు ప్రతి సోమవారం బస్సు సర్వీసు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి సూచనల మేరకు ముడమాల రమేష్‌రెడ్డి అభ్యర్థన మేరకు సర్వీస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన శనివారం తెలిపారు. ఉదయగిరిలో ఉదయం 7గంటలకు సిద్ధేశ్వరం కు చేరుతుందన్నారు. 9.30గంటలకు సిద్ధేశ్వరంలో బయలుదేరి బైరవకోనకు 11 గంటలకు చేరుతుందన్నారు. తిరిగి మధ్యాహ్నం 12గంటలకు బైరవకోనలో బయలుదేరి 2గంటలకు ఉదయగిరి చేరుతుందన్నారు. ప్రతి పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యం కోసం ఒక గంట వెయిటింగ్‌లో సర్వీసు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి బీజేపీ మండల అధ్యక్షులు మోటపోతుల చెన్నయ్య యాదవ్, సిద్ధేశ్వరం, ప్రధాన అర్చకులు సిద్ధయ్య స్వామి, ఉదయగిరి ఖండ సమర సత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్లస్టర్ కాంప్లెక్స్ క్లోజింగ్ అటెండెన్స్‌ను లాక్‌ను ఖండించిన ఉపాధ్యాయులు

మర్రిపాడు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: శనివారం నిర్వహించిన క్లస్టర్‌కాంప్లెక్స్ సమావేశాల క్లోజింగ్ టైం 5గంటల వరకు ఉన్నప్పటికీ ఆరు గంటల వరకు అటెండెన్స్ పడకుండా లాక్ చేయడాన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సుదూర ప్రాంతాల్లో హాజరైన ఉపాధ్యాయులు , ముఖ్యంగా మహిళా ఉపాధ్యా యలకు బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ ఉపాధ్యాయులకు ఇది ఎంతో ఇబ్బంది కలిగించే విషయమని, ఉపాధ్యాయులు రాత్రికి ఎప్పుడో కానీ ఇంటికి చేరే పరిస్థితి లేదని, ఇంతటి కఠిన వైఖరిని ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం, అధికారులు చూపడం సమంజసం కాదని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సమయాన్ని మార్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమయం 4గంటలకే ముగించాల్సి ఉండగా కాంప్లెక్స్ మీటింగ్ పేరుతో 5గంటలకు పెంచడమే కాకుండా ఆరుగంటల వరకు అటెండెన్స్ పడకుండా చేయడం అమానుషమని, కావున వెంటనే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల సమయాన్ని నాలుగుగంటల వరకే కుదించి సమావేశాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తిరోజు జరిగేలా చర్యలు చేపట్టాలని ఇలాంటినిర్ణయాలను తప్పుపడుతూ తక్షణమే ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే అసంబద్ధ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. పచ్చాకు కూలి మృతి

లింగసముద్రం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ప్రమాదశాత్తు పచ్చాకు ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడటంతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని ఆర్ఆర్‌పాలెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మొగిలిచర్ల గ్రామానికి చెందిన పోతినేని కుమారి(45) ప్రతి రోజు వెళ్లే విధంగానే పచ్చాకు పనికి అందరితో కలిసి వెళ్లింది. ఆర్ఆర్‌పాలెం గ్రామ సమీపంలో ఉన్న పొగతోటల్లో పచ్చాకు కొట్టుకొని ట్రాక్టర్‌లో తిరిగి వస్తున్న సమయంలో ఆర్ఆర్‌పాలెం సమీపంలో ప్రమాదం జరిగింది. పచ్చాకు ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడటంతో ట్రాక్టర్ సైడు డోరు మీద కూర్చున్న కూలీలందరూ ఒక్క సారిగా కింద పడిపోయారు. వీరి మీద ట్రాక్టర్‌లోని పచ్చాకు పైన పడటంతో ఒక్క సారిగా కూలీలందరూ కేకలు వేశారు. కొంత మంది వెంటనే తేరుకొని బయటకి రావడం జరిగింది. కుమారి పైన ఎక్కువ పడటం వల్ల ఊపిరాడక చనిపోయినట్లు తోటి కూలీలు చెప్పారు. కాపాడేందుకు తొందరగా పచ్చాకును తొలగించేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఆలస్యం కావడంతో కుమారి చనిపోయింది. కుమారి మృతి చెందడంతో బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇదే ప్రమాదంలో మరో ఇద్దరు కూలీలు గాయపడటంతో వారిని హుటాహుటీన మెరుగైన వైద్యం కోసం కందుకూరు తరలించారు. కేసు నమోదు చేసి కుమారి మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు కందుకూరు ఏరియా వైద్యశాలకు తలరించినట్లు పోలీసులు తెలిపారు. కుమారి కుటుంబాన్ని వెంటాడుతున్న ప్రమాదాలుః ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన కుమారి కుటుంబాన్ని ప్రమాదాలు వెంటాడుతున్నాయి. ఆ కుటుంబంలో ఇప్పటి వరకు ముగ్గురు చనిపోయారు. ముగ్గురు కూడా ప్రమాదాల్లోనే చనిపోవడం జరిగింది. గతంలో కుమారి భర్త ద్విచక్ర వాహనంపై లింగసముద్రం నుండి మొగిలిచర్ల వెళ్తున్న సమయంలో ఆర్ఆర్‌పాలెం సమీపంలోని గొల్లపాలెం వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని చనిపోయాడు. కుమారి చిన్న కుమారుడు ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు వెళ్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. ఇప్పుడు ట్రాక్టర్ ప్రమాదంలో కుమారి చనిపోవడంతో ఆ కుటుంబాన్ని ప్రమాదాలు వెంటాడుతున్నట్లు తెలుస్తుంది.

విజయవంతమైన వేమనశతకపద్య-తాత్పర్యపోటీలు

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : కావలి రామ్మూర్తిపేట షిరిడిసాయి మందిరంవద్ద ఉన్న "కలయిక" విజ్ఞానకేంద్రంలో శనివారం నిర్వహించిన వేమనశతకపద్య-తాత్పర్య పోటీలు విజయవంతమయ్యాయని ఈ కేంద్రం కన్వీనర్లు యిలింద్రలావణ్య, జి.రాంప్రసాద్, సలహాదారు చాకలికొండ శారదలు తెలిపారు. 5,6,7 తరగతుల విభాగానికి ఉమాశర్మ, ఎం.సాయిరాంప్రసాద్, 8,9,10 తరగతుల విభాగానికి గాయకుడు ఎస్.రామచంద్రయ్య, కొల్లా మాధవరావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మొత్తం 60 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. భావరాగయుక్తంగా పద్యాలు ఆలపించి తాత్పర్యాన్ని చెప్పి అందరిని ఆకట్టుకున్నారు. విజేతలకు 18వ తేది వేమనజయంతి సభలో బహుమతులు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, హరనాథ్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

దళిత యువకుడు చేతులు నరికినవారిని అరెస్టుచేయాలి

కావలిలో దళిత సంఘర్షణ సమితి ధర్నా

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : తమిళనాడులో అగ్రవర్ణాల ఇంటిముందు ద్విచక్రవాహనం నడిపారని దళిత యువకుడి చేతులు నరికినవారిని వెంటనే అరెస్టుచేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమిళనాడు రాష్ట్రం శివగంగ జిల్లాలోని మన్నామధురై గ్రామంలో డిగ్రీ 3వ సంవత్సరం చదువుతున్న అయ్యప్ప అనే యువకుడు అగ్రవర్ణాల ఇళ్లముందు ద్విచక్రవాహనం (బుల్లెట్) నడిపారని దళిత విద్యార్థి చేతులను అతిదారుణంగా నరికేశారన్నారు. ఈ దారుణమైన సంఘటనకు తమిళనాడు ప్రభుత్వం స్పందించలేదన్నారు. బిజెపి ప్రభుత్వంకూడా అగ్రవర్ణాలను మందలించడంలేదన్నారు. బిజెపి అధ్యక్షులు ఏరుమలై ఆ ఇంటివంక కన్నెత్తికూడా చూడలేదని విమర్శించారు. ఈ సంఘటనపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో చేతులు నరికినవారిని ఉరితీయాలన్నారు. ఇలాగే ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్ జిల్లాలో దళిత యువతిని అత్యంత క్రూరంగా చంపినవారిపై ఎటువంటి చర్యలు లేవన్నారు. కులాలమధ్య చిచ్చుపెట్టి అత్యాచారం చేసినవారిని శిక్షించాలన్నారు. ఈ ధర్నాలో చవుటూరి వెంకటరత్నం, చలంచర్ల లక్ష్మయ్య, నరసింహులు, పరుసు నరసింహం, విద్యార్థి నాయకుడు మదన్, పి.శ్రీనివాసులు, జడ్డా వాసు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పాలిట శాపంగా చంద్రబాబు పాలన

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి రైతు వ్యతిరేకి అని వైఎస్ఆర్‌సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాడు వ్యవసాయం దండగ అన్నారు. నేడు ఏకంగా సాగునీటి కాలువలనే ప్రైవేటుపరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ హయాంలో విత్తు నుంచి విక్రయం వరకు రైతుకు అండగా నిలిచిన ఆర్బీకేలకు చంద్రబాబు కక్షసాధింపులో భాగంగా పూర్తిగా నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మిర్చి రైతులు రేటు లేక కన్నీరు పెడుతుంటే చంద్రబాబు దళారీలకు కొమ్ముకాస్తున్నడని ఆరోపించారు. కూటమి సర్కార్ అసమర్థత, నిర్లక్ష్యం, రైతు వ్యతిరేక విధానాలు రైతుల పాలిట శాపంగా మారాయి. రాష్ట్రంలో రైతులు పండించిన ఏ పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలిచిన ఆర్బీకే వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసింది. గత వైసిపి పాలనలో రైతుల కోసం మొత్తం 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఆక్వాఫిడ్, సిడ్, సంపూర్ణ దాణా వంటి సాగు ఉత్పాదకాలన్ని ఆర్బీకేల ద్వారా నిర్వహించారు. గిట్టుబాటు ధర కల్పించడం, నష్టం జరిగినప్పుడు పరిహారం చెల్లించడంలో ఆర్బీకేలు రోల్ మోడల్‌గా పనిచేశాయి. ఆర్బీకే సేవలను దేశంలో ఉన్న వివిధ రాష్ట్ర బృందాలు పరిశీలించడంతో పాటు ఇథియోపియో, వియత్నం వంటి దేశాల నుంచి బృందాలు వచ్చి పరిశీలించాయి. వారి దేశాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించాయి. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థగా ఉన్న ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, నీతి అయోగ్, ఆర్బీఐ, ఐసిఐఆర్ వంటి జాతీయ అంతర్జాతీయ సంస్థలు ఆర్బీకేలను ప్రశంసించాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులను ఎలా దోచుకోవాలనే ఆలోచన తప్ప, వ్యవసాయ రంగాన్ని గాడికి పెట్టాలన్న చిత్తశుద్ధి కనిపించడం లేదు. రైతు ఏ విధంగా నష్టపోతున్నాడనే విషయంపై ముఖ్యమంత్రి కానీ, వ్యవసాయ శాఖ మంత్రికి కానీ అస్సలు పట్టడం లేదు. సమీక్షలు నిర్వహించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవడం లేదు. వైఎస్ జగన్ తీసుకొచ్చిన ఆర్బీకే విధానం ఉండకూడదు. ఆయన పేరు వినిపించకూడదన్న కుట్రతో రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రాలుగా మార్చేసి వదిలేశారు. గతంలో సిఎం యాప్ ద్వారా పలానా గ్రామంలో ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది అనే వివరాలతో పాటు ఏ రోజు ధరలు ఆరోజు చూసుకునే వెసులుబాటు ఉండేది. రైతుల కష్టనష్టాలపై గ్రామ స్థాయి అధికారే నేరుగా ముఖ్యమంత్రికి రిపోర్టు ఇచ్చే వ్యవస్థ ఉండేది. ఆర్బీకేలను నిర్వీర్యం చేసిన కారణంగా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు వచ్చాయి. రైతులకు ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గిపోయింది. మద్దతు ధర లభించడం లేదు. గత ఏడాది ఇదే సమయంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో నెల్లూరులో పుట్టి ధాన్యం రూ. 25 వేలకు అమ్మితే నేడు సీజన్ ప్రారంభంలోనే రూ. 15 వేలు కూడా పలకడం

ప్రతి నెల 3వ శనివారం కాంప్లెక్స్ స్థాయి శిక్షణా తరగతులు

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : ప్రతి నెల మూడవ శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న 136 కేంద్రాల్లో కాంప్లెక్స్ స్థాయి శిక్షణా తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించేలా విద్యాశాఖ కమిషనర్ ఎస్ఈఈఆర్‌టీ డైరెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఈవో డాక్టర్ బాలాజీరావు అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో కాంప్లెక్స్ స్థాయి శిక్షణా తరగతులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 136 కేంద్రాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ కమిషనర్, ఎస్ఈఈఆర్‌టీ ఇచ్చిన సూచనల మేరకు సబ్జెట్ వారీగా ఈ శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులకు వచ్చిన నూతన ఐడీయాలను ఒకరికొకరు పంచుకునేలా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గతంలో ఈ కాంప్లెక్స్ స్థాయి శిక్షణా తరగతులు, ఒక రోజు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, మరోరోజు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు, ఇంకోరోజు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఈ శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. తొలిసారిగా ఒక ప్రణాళికాబద్ధంగా ఈ కాంప్లెక్స్ స్థాయి శిక్షణా తరగతులను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. విద్యాశాఖ కమిషనర్, ఎస్ఈఈఆర్‌టీ డైరెక్టర్ సూచనల మేరకు పాఠశాలల్లో డీ గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కారణంగా మంచి ఫలితాలు వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిస్థాయిలో వాటిని పాఠశాలల్లో అమలు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. విద్యా విధానంలో రానున్న రోజుల్లో మరిన్ని నూతన పోకడలకు శ్రీకారం చుట్టేలా ప్రభుత్వం ఉందని, దానికి అనుగుణంగా విద్యాశాఖ కూడా సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంప్లెక్స్ స్థాయి శిక్షణా తరగతుల్లో పాల్గొని ఎంఈవోతోనూ ప్రధానోపాధ్యాయులతోనూ ప్రత్యేకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రదానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, రిసోర్స్ పర్సన్‌లు ఉన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగస్వాములు కావాలి

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో మూడవ శనివారం నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఉన్న డిప్యూటీ తహసీల్దార్ నాసర్, మధుసూదన్‌రావు, రవి తది తరులను ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా దృష్టి సారించారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ తమ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా కార్యాలయాన్ని కూడా ఉంచుకోవాలన్నారు. అనంతరం చెత్తను ట్రాక్టర్‌లో తరలించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్య క్రమ ంలో సీనియర్ అసిస్టెంట్ కిరణ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే మునీజ్ అహ్మద్, వీఆర్ఏలు, సిబ్బంది ఉన్నారు.

శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఎస్ఎంఎఫ్‌జీ క్రెడిట్ ఫైనాన్స్ కంపెనీ పశు వికాస్ ఫెర్టిలిటీ క్యాంప్‌ను ఉచితంగా నిర్వహించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కోవూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం పంచాయతీ కట్టకింద చెర్లోపాలెం గ్రామంలో శనివారం ఎస్ఎంఎఫ్‌జీ క్రెడిట్ ఫైనాన్స్ కంపెనీ నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఇటువంటి పశు వైద్య శిబిరాలను పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే పశు సంవర్ధక శాఖ ద్వారా ఇటీవల కాలంలో కోవూరు ఏరియా పరిధిలోని రెండు మండలాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ సంస్థ సుమారు 10 వేల రూపాయలు విలువ చేసే మందులు కూడా పాడి రైతులకు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 20 గేదెలకు గర్భాశయ వ్యాధుల పరీక్షలు, 10 గేదెలకు చూడు పరీక్షలు, 50 గొర్రెలకు నట్టల నివారణ మందులను అందజేయడం జరిగింది,. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి సాల్మన్, పశు సహాయకులు , రైతులు ఉన్నారు.

పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునేలా దృష్టి

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ పంచాయతీలో ఉన్న ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌లో వర్మీకంపోస్ట్ తయారీలో భాగంగా వానపాములు వదిలే కార్యక్రమాన్ని డీఎల్‌పీవో డాక్టర్ పి. రమణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు వర్మీ కంపోస్ట్‌ను తయారు చేసుకుని తద్వారా తమ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రంలో తయారైన వర్మీకంపోస్ట్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, తదితరులు ఉన్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణకు గానూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని నెల్లూరు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కె. కుమార్ రాజా పిలుపునిచ్చారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో శనివారం నూతన భవన ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్వ చ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథ పఠనం చేయడం ద్వారా వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె. భారతి, పద్మలత, రిటైర్డ్ ఉద్యోగులు ఆర్. సత్యనారాయణ, జి. శంకరయ్య, జి. యానాదిరెడ్డి, ఆర్టీసీ ఉద్యోగి ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

సాధారణ సర్వసభ్య సమావేశం 22న

అనంతసాగరం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో 22వ తేదీ ఉదయం 10గంటలకు మండలాధ్యక్షురాలు అధ్యక్షతన సమావేశం నిర్వహి ంచబడుతుందని ఆయన తెలిపారు. ఈసమావేశానికి మండల అధికారులు, సర్పంచ్‌లు హాజరు కావాలని ఆయన కోరారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలి

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే కార్యకర్తలు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకుని వాటిని కేంద్రాల్లో విద్యార్థులకు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాలు పోషణ్ భీ.. పడాయి భీ శనివారం ముగిశాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పూర్తిస్థాయిలో వెలికి తీసేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి కేంద్రానికి కేంద్రం పరిధిలో ఉన్న చిన్నారులు ఎక్కువమంది వచ్చేలా కార్యకర్తలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదర్శకంగా తీర్చిదిద్ది ప్రభుత్వం ఇస్తున్న పోషకాహారాన్ని గర్భవతులకు, బాలింతలకు క్రమం తప్పకుండా ఇచ్చేలా చూడాలన్నారు. అదేవిధంగా గర్భవతులకు, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా ఈ సందర్భంగా వివరించారు. కొంతమంది చిన్నారులు బరువుకు తగ్గ ఎత్తు లేకపోవడంతో వారి ఎదుగుదల ఆశించిన మేర ఉండదని, అటువంటి వారి పట్ల దృష్టి సారించి వారికి క్రమం తప్పకుండా పోషకాహారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ప్రసూన, ప్రమీల, తదితరులు ఉన్నారు.

నూతన అభ్యాసన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి



కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న నూతన యంత్ర అభ్యాసన పద్ధతులపై విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని బెంగుళూరు ప్రెసిడెన్సీ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ వి. జోషీ మనోహర్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మిషన్ లెర్నింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ లెర్నింగ్ అనేది భవిష్యత్తుకు ఎంతో కీలకం అన్నారు. దీని ద్వారా పరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, ఐఐసీసీ కోఆర్డినేటర్ సి. శెల్పి ప్రియాంకలు మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు తాము నూతనంగా నేర్చుకోవాల్సిన అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రయోజకరమైన వర్క్‌షాప్‌లను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందఇస్తున్నామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో నిర్వహించిన లైవ్ డెమో ప్రాక్టికల్ సెషన్‌లు విద్యార్థులకు , పరిశోధనకులకు తమ కెరీర్ డెవలప్‌మెంట్‌కు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అకడమిక్ డీన్ డాక్టర్ టీఎల్‌పీఎల్ఎన్ కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

జంప్‌రోప్‌లో 10 పథకాలు సాధించిన కొత్తసత్రం విద్యార్థులు

కావలిరూరల్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : మహారాష్ట్ర నాసిక్‌లో ఈ నెల 13వ తేదినుండి 15వ తేదీవరకు జరిగిన నేషనల్‌స్థాయి జంప్‌రోప్ పోటీలలో కావలి రూరల్ మండలం కొత్తసత్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొత్తం 10 పథకాలు సాధించి అందరి మన్నలను పొందడం జరిగింది. శాలిని 2వ స్థానం, వై.జ్యోతి 3వ స్థానం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసులు, ఫిజికల్ డైరక్టర్ మురళి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు విద్యార్థులను అభినందించడం జరిగింది. ప్రతిభ కనపర్చి పథకాలు సాధించిన విద్యార్థులందరూ శ్రీలంకలో జరుగు ఇంటర్నేషనల్‌కు సెలెక్ట్ కావడం జరిగిందని పిడి మురళి తెలియచేశారు. అనంతరం జంప్‌రోప్‌లో పథకాలు సాధించిన విద్యార్థులను జిల్లా తరఫున జంప్‌రోప్ జిల్లా సెక్రటరి విద్యార్థులను అభినందించారు.

మామిడి మాధవిని పరామర్శించిన మాలేపాటి

కావలిరూరల్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితి, వెంకటేశ్వరపాలెం గ్రామానికి చెందిన మామిడి సోంబాబు ఆయన భార్య మామిడి మాధవి ఇటీవల ప్రమాదానికి గురై నెల్లూరు మెడిక వర్ హాస్పిటల్‌నందు చికిత్స పొందుతూ మామిడి సోంబాబు ఆరోగ్య కరంగా డిశ్చార్జ్ అయ్యి ఆయన భార్య మామిడి మాధవి హాస్పిట ల్‌లో చికిత్స పొందుతున్నందున రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు హాస్పిట ల్‌కు వెళ్లి ఆమెను పరామర్శించడం జరిగింది. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది.

సర్వైకల్ సమస్యతో బాధపడుతున్న పిఎను పరామర్శించిన ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : సర్వైకల్ సమస్యతో బాధపడుతూ అపోలో వైద్యశాలలో శస్త్రచికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పిఎ సాయికుమార్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి కావలి నియోజవకర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

గునుపూడి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : కావలి పట్టణ దర్భలవారివీధిలోని ప్రముఖ వస్త్రవ్యాపారి గునుపూడి వెంకటగిరికుమార్, కుసుమకుమారి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొ న్నారు. ఆ దంపతులను ఆశీర్వదించారు. తీర్థప్ర సాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యేను దుశ్శాలు వాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతు గంటి అలేఖ్య, వ్యాపారస్తులు, మహిళలు పాల్గొన్నారు. అందరిని ఆయన పేరుపేరునా పలకరించారు.

సాధారణ సర్వసభ్య సమావేశం 22న

అనంతసాగరం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో 22వ తేదీ ఉదయం 10గంటలకు మండలాధ్యక్షురాలు అధ్యక్షతన సమావేశం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండల అధికారులు, సర్పంచ్‌లు హాజరు కావాలని ఆయన కోరారు.

రైతు గుర్తింపు సంఖ్యపై అవగాహన

అనంతసాగరం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో శనివారం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుపై వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ సుభాషిణి , సిఇఒ భక్తవత్సలం బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులంతా భారత ప్రభుత్వం జారీ చేస్తున్న విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలన్నారు. ఈవిశిష్ట గుర్తింపు సంఖ్య పొందడం వలన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, ఇన్పుట్‌సబ్సిడీ, వ్యవసాయ యంత్ర పరికరాల సబ్సిడి, వ్యవసాయ శాఖ అందిస్తున్న అన్ని రకాల పథకాలు ఈ గుర్తింపు సంఖ్య ఉన్నవారికి మాత్రమే ఇవ్వబడతాయన్నారు. కావున రైతులందరూ తమ ఆధార్‌కార్డు, పొలం పాస్‌బుక్, 1బి జెరాక్స్ కాపీలు , ఆధార్‌కార్డుకు లింక్ అయిన ఫోన్‌నెంబర్‌ను తీసుకొని సమీప రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

దాతల చొరవ స్ఫూర్తిదాయకం

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయానికి రిటైర్డ్ ఉద్యోగి యానాదిరెడ్డి ప్రస్తుతం ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగి నాసిన శ్రీనివాసులు ఇరువురు కలిసి 30 వేలు రూపాయలు విలువ చేసే రెండు గ్లాసు బీరువాలను గ్రంథాలయానికి ఈ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ దాతలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని గ్రంథాలయానికి ఈ గ్లాసు బీరువాలు అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇటువంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన ఆ బీరువాలను ప్రారంభించి దాతలు ఇరువురిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సీనియర్ పాఠకులు కె. వెంకటప్పయ్య, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె. భారతి, పద్మలత, రిటైర్డ్ ఉద్యోగులు ఆర్. సత్యనారాయణ, జి. శంకరయ్య, జి. యానాదిరెడ్డి, ఆర్టీసీ ఉద్యోగి ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

బంగారు పథకం సాధించిన ఈస్ట్‌ఉడ్ విద్యార్థులు

కలిగిరి, పిబ్రవరి15, ప్రభాతవార్త; కలిగిరి మండలంలోని బొమ్మరాజు చెరువు ఈస్ట్‌ఉడ్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు నేషనల్ లెవల్లో బంగారు, వెండి పథకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు సాధించి పెట్టారు.పాఠశాల యాజమాన్యం తెలిపిన వివరాల మేరకు బొమ్మరాజు చెరువు ఈస్ట్‌ఉడ్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 13,14,15 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలలో మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగిన పోటీలలో 4 జూనియర్, సీనియర్ ఆలింటియా జంప్‌రోప్ పోటీలలో గెలిసి పి.మహిత్ బంగారు పథకం, భవ్యశ్రీ సిల్వర్ పథకం సాధించారు.వీరిని స్కూల్‌యాజమాన్యం, చైర్మన్ పి.మదుబాబు, వైస్ ప్రిన్స్‌పాల్‌ప్రసాద్,పిఇటి హుస్సేన్ బాషాతదితరులుఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మదుబాబు మాట్లాడుతూ స్కూల్ ప్రారంభించిన అనతికాలంలోనే తమ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిపోటీలలో పాల్గొని పథకాలు సాధించడం స్కూలుకు గర్వకారణమన్నారు. ఇంతటి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పథకాలు సాధించేవిధంగా కృషిచేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్ తో పారిశుద్ధ్య నిర్వహణ

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని "స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివస్" గా ప్రకటించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన పెంచే విధంగా రూపొందించిన కార్యక్రమాల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా శనివారం నాడు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో సచివాలయ వార్డు శానిటేషన్ కార్యదర్శుల నేతృత్వంలో అన్ని పాఠశాలల విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో గత కొన్నేళ్లుగా గార్బేజ్ పాయింట్లుగా వాడుతున్న ప్రదేశాలను నీళ్లతో శుభ్రం చేసి రంగవల్లులతో అలంకరించారు. పూల మొక్కల కుండీలను ఏర్పాటు చేసి "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" ప్రతిజ్ఞను విద్యార్థులు, స్థానిక ప్రజలతో చేయించారు. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదని స్థానిక ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటికి అందజేసిన చెత్తబుట్టల ద్వారా తడి, పొడి, హానికరమైన వ్యర్థాలను విడివిడిగా అందించి పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మోడీ ఓబీసీ

నెల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం : ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా అయ్యాకే తన కులాన్ని ఓబీసీగా ప్రకటించుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవం అని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిజానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులం 1999 అక్టోబర్ 27న ఓబీసీ జాబితాలో చేర్చబడిందని, ఇది ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే రెండేళ్ల ముందే జరిగిందన్నారు. ఈ వాస్తవాలను విస్మరిస్తూ నిరాధార ఆరోపణలు చేయడం రేవంత్‌రెడ్డి అసత్య ప్రచారానికి, దుష్ప్రచార రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డాడు. దుష్ప్రచార రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీ మెప్పు కోసం ఇంత అబద్దాలు, అబూతు కల్పనలు చెప్పడం తెలంగాణ ముఖ్యమంత్రిగా అవసరమా అని ప్రవీణ్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలను హుందాగా చేయాలని కులాల మతాల పేరుతో ప్రజల్లో మతకలహాలను సృష్టించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. గతంలో కాంగ్రెస్ అనేక సార్లు మత కలహాలు సృష్టించి ఎందరో ప్రాణాలు బలి తీసుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాలను రెచ్చగొట్టే పార్టీ అని దుయ్యబట్టారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి మాట్లాడే ముందు ఒక సీఎంగా విషయాన్ని అయినా పూర్తిగా తెలుసుకొని
మాట్లాడటం నేర్చుకోవాలని ఆయన పలికారు.

కార్యాలయ ప్రాంగణాలను శుభ్రంచేసిన సిబ్బంది

బిట్రగుంట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: బోగోలు మండలపరిషత్ కార్యాలయం లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దినం కార్యక్రమం లో భాగంగా కార్యాలయ పరిసరాలు ఎంపిడి ఓ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సిబ్బంది శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతినెలా మూడవ శనివారం స్వచ్ఛా ఆంధ్ర స్వచ్ఛ దినం అందరూ పాటించాలన్నారు.

వి .యస్. యు లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం

వెంకటాచలం, ఫిబ్రవరి 15, ప్రభాత వార్త:విక్రమ సింహపురి విశ్వవిద్యా లయం జాతీయ సేవా పథకం ఆధ్వర్య ంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి విశ

ఘనంగా కన్యకా పరమేశ్వరి దేవస్థాన వార్షికోత్సవ వేడుకలు

కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే రోడ్డు ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన 16వ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు శని వారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ రుత్వికులు అవధానం నందకిషోర్ స్వామి ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం 108 కలశాలతో మండ పా రాధన, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చా రు. అనంతరం అమ్మవారికి 108 కలశాలల్లోని జలాలతో ప్రత్యేకంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ సీహెచ్ వెంక టేశ్వర్లు, కార్యదర్శి ఎస్.రమేష్‌బాబు, కోశాధికారిఎం.రమేష్‌బాబు,ఉపా ధ్యక్షులు చిన్ని వెంకటసుబ్బయ్య, బి.లోకేష్, సంయుక్త కార్యదర్శులు సీహెచ్ సత్యనారా యణ, కె. సుభాష్, జాయింట్ కోశాధికారి ఎం. సంపత్, భక్తులు ఉన్నారు.

స్వచ్ఛ ఆంధ్రకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

పడుగుపాడు(కోవూరు),ఫిబ్రవరి 15ప్రభాతవార్త : : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచ్ చౌటూరు లక్ష్మీనారాయణ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధి లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందితో కలి న్ పంచాయతీ కార్యదర్శితో పాటు వీధుల్లో ఉన్న చెత్తను చిమ్మే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను స్వచ్ఛ గ్రా మాలుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు కూడా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఇనమడుగు సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపట్టి ఆ ప్రాంతంలో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞచేయించారు. పంచాయతీ కార్యదర్శి వేగూరు హజరత్‌బా బు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐసీడీఎస్, పొదుపు సంఘాల అధ్యక్షులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

వైభవంగా సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ట

అనంతసాగరం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: మండలంలోని బొమ్మవరం గ్రామంలో శనివారం సీతారామలక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరి గింది. ఈ సందర్భంగా ఉదయం 4గంటల నుంచి 6.30గంటల లోపు నూతన విగ్రహాలను అర్చకులు ప్రతిష్టించారు. రెండు ఆలయాలపైన కలశాలను ఏర్పాటు చేశారు. ఈ నూతన విగ్రహ ప్రతిష్టలు మూడురోజుల నుంచి వైఎస్ఆర్‌కాంగ్రెస్ నాయకులు అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెల్లూరు నగర మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, మండల జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డిలు నూతన విగ్రహ ప్రతిష్టకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్‌కు వైకాపా నాయ కులు అక్కలరెడ్డి అంకిరెడ్డి ఘనస్వాగతం పలికారు.ఈ రెండు దేవాలయాల్లో వి ద్యుత్ అలంకరణ, పూలఅలంకరణ భక్తులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన విగ్రహ ప్రతిష్టకు భక్తులు హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.

వెంగారెడ్డిపాళెంలోని స్వచ్ఛంధ్ర-స్వచ్ఛద దివాస్

సంగం ఫిబ్రవరి 15 ప్రభా తవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో స్వచ్ఛంధ్ర-స్వచ్ఛ దివాస్ ర్యాలీని గ్రామ సర్పంచ్ ఆనం ప్ర సా ద్ రెడ్డి , వం చాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసా ద్‌రెడ్డి మాట్లాడుతు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరు ఆరోగ్యంగా ఉంటారని అదే విధంగా ప్లాస్టిక్ నిషేదించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఎంపిపి స్కూల్ హెచ్ఎం రోజా రమణి, రమణయ్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

" మీ తలకు మీరే జాగ్రత్త "

కలువాయి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ద్విచక్ర వాహన దారులు తలకు హెల్మెట్ ధ రించి ప్రయాణించడం వలన రక్షణగా ఉంటుందని విద్యార్థులు " మీతలకు మీరేజాగ్రత్త " తలమీద -రక్షణ మీద అంటు నినాదాలు చేశారు.మండ లకేంద్రమైన కలువాయిలోని శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు శనివారం పాఠశాల నుండిబస్టాండ్ వరకు ర్యాలీనిర్వహించారు. బస్టాండ్ కూడలిలో మాన వహారం నిర్వహించగా రహదారి భద్రత నియమాల గురించి పాఠశాల కరస్పాం డెంట్ కడప శ్రీదర్‌రెడ్డి ప్రజలకు వివరించారు.ఈకార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పె క్టర్ సుధీర్,ఎఎస్ఐ రమణయ్య, పంచాయితీ కార్యదర్శి సుధాకర్,పాఠశాల ఇంచార్జి సుధీర్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నరసింహారెడ్డిని పరామర్శించిన ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని సాల్మాన్‌పురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వైసిపి నాయకులు సన్నపరెడ్డి నరసింహారెడ్డి మాతృమూర్తి సన్నపరెడ్డి లక్ష్మమ్మ కర్మంత్రాల్లో వైసిపి రాష్ట్ర అధి కారప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. నరసింహారెడ్డిని ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, జయ రాంరెడ్డి, నాయకులు కలువ బాలశంకర్‌రెడ్డి,మోర్ల భరత్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ

బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బుచ్చి రెడ్డిపాళెం రామచంద్రాపురం లోని యరగల కోటయ్య , వెంకటరమణమ్మ దంపతుల కుమారుడు యరగల కృష్ణ తే జా, వదువు శిరిషాలను చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ఆశీర్వదించారు. అనంత రం వారికి బహుమతిని అందజేశారు. ఆమెవెంట సిబ్బంది ఉన్నారు.

నూనె మోహన్ కుమార్తె వివాహంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కావలి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త కావలి పట్టణ బృందావనం హౌసింగ్‌కాలని కళ్యాణమండపంలో ప్రముఖ వ్యాపారస్తుడు నూనె మోహన్, భారతి దంపతుల కుమార్తె భవిత వివాహవేడుకల్లో శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఆర్యవైశ్యనేతలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

చంద్రబాబు స్ఫూర్తితో క్లీన్ అండ్ గ్రీన్ - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ

బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని 11 వవార్డు వాసవీనగర్‌లో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ నేతృత్వంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అధికారులు,నాయకులతో కలిసి ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ కలగిన నాయకుడని ఆయన సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరి శుభ్రతో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సంద ర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఆమె కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు రాచూరు సత్యనారాయణ, బెళ్ళం మల్లారెడ్డి, కత్తినాగరాజు, మె ప్మాసిబ్బంది ,మున్సిఫల్ కార్మికులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు తిరివీధి సుబ్రమ ణ్యం, సెక్రటరీ మస్తాన్‌బాబు, ట్రెజరర్ సరాబు వెంకట నాగేశ్వరరావు, పాస్టు ప్రెసిడెంట్ దరిశి బాల నరసింహరావు,

ఏప్రిల్ 14న డాక్టరేట్స్, ప్రతిభా పురస్కారాల ప్రధానం

నెల్లూరు,ఫిబ్రవరి15 ప్రభాతవార్త- విద్య రెండు తెలుగు రాష్ట్రాల్లో వివి ధ కళలు, సామాజిక అంశా లు, రం గాల్లో ప్రతిభా వంతులైన వారికి ఏప్రిల్ 14న నెల్లూరు నగరంలో కోండూరు హరినా రాయణరెడ్డి చారి టబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టరే ట్స్‌తో పాటూ ప్రతిభా పురస్కా రా లను అందించటం జరుగుతుందని జిఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ సిహెచ్.ఉషాకిరణ్ రాయ్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్‌లోని హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్లోబల్ పీస్ సమ్మెట్ అమెరికా యూనివర్శిటీ సారధ్యంలో ఈ వివిధ అంశాల్లో ప్రతిభా వంతులకు ఈ డాక్టరేట్స్ ప్రధానం చేయటం జరుగుతుందన్నారు. డాక్టరేట్స్‌తోపాటూ సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్, ఉత్తమ అవార్డు, ప్రోతాహ్సక అవార్డులను అందించటం జరుగుతుందన్నారు. ట్రస్టు అధ్యక్షులు కాండూరు హరినారాయణ మాట్లాడుతు తమట్రస్టు ఆధ్వర్యంలో అమెరికా యూనివర్శిటీ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, రెండు తెలుగురాష్ట్రాల్లోని వారు ఈ అవార్డులకోసం మార్చి 10 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. తమకు అందిన దరఖాస్తుల్లో ఉత్తమమైన వాటిని గుర్తించి డాక్టరే టకు ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో అమెరికాలో చీఫ్ రెక్టార్, ప్రముఖ సైన్‌టిస్టు , డిప్లమెటిక్ మిషన్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ మధుకృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9848034522, 9948844500 నెంబర్స్‌కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ట్రస్టు సలహాదారుడు రాయ్‌జేసన్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రలో అందరూ భాగస్వామ్యం కావాలి

ముత్తుకూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈవోపిఆర్డి హేమంత్ అన్నారు. ఆదివారం మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీలోని గిరిజన కాలనీలో ఉన్న హైస్కూల్ విద్యార్థులతో స్వచ్ఛాంధ్ర దివాస్ పై ర్యాలీ నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి ఓ. లెనిన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్డి మాట్లాడుతూ పరిశుభ్రతను పెంచుకోవడానికి స్వచ్ఛాంధ్ర ఐదు సూత్రాలైన వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత ఇల్లు పరిశుభ్రత, నీటి పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రతను పాటించడంతో పాటు గ్రామస్థులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక మైనారిటీ టిడిపి నాయకులు ఆలిముత్తు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నెల్లూరు ఫిబ్రవరి 15,ప్రభా త వార్త: రోడ్లను విస్తరించడమే కాదు మొక్కలు నాటడంపైనా ఆర్‌అం డ్‌బీ శాఖ దృష్టి పె ట్టాలి.సర్వేపల్లి నియోకవర్గంలో ప్రతి టీడీపీ నాయకుడు మొక్కలునాటి పెంచే బాధ్యత తీసుకోవాలి.ప్రతి సచి వాల యం ఉద్యోగి రెండు మొక్క లు నాటి పరిరక్షి ం చాలి. తోటపల్లి గూడూరు మండలం నరుకూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేయడంతో పాటు మొ క్కలు నాటిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందరితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించిన సోమిరెడ్డి మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్ టీడీపీ జనసేన బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించాల ని నిర్ణయించాంప్రజలందరూ పరిశుభ్రమైన వాతావర ణంలో ఉండాలని, బిడ్డలు బాగుండాలని, మొక్కలు నాట డం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షి ంచాలని ఈ కార్యక్ర మాన్ని చేపట్టాంస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నానుప్రతి పంచాయ తీ పరిధిలో కనీసం ఇద్దరు నాయకులు కలిసి 10 మొక్కలు నాటడంతో పాటు పరిరక్షి ంచే బాధ్యతలు చేప ట్టాలని సూ చిస్తున్నానురోడ్ల విస్తరణ సమయంలో పెద్దపెద్ద చెట్లను కొట్టేస్తున్నాం.తిరిగి నాటడంలేదు నెల్లూరు-కోడూరు రోడ్డు విస్తరణ సమయంలో దశాబ్దాల నాటి పెద్దపెద్ద చెట్లను కోల్పోయాం8కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు నిర్మిస్తు న్న ఆర్ అండ్ బీ శాఖ మొక్కలు పెంపకంపై దృష్టి పెట్టక పోవడం దురదృష్టకరం30 ఏళ్ల క్రితం నెల్లూరు - మై పాడు రోడ్డు పక్కన నాటిన మొక్కలు ఈ రోజు కోనసీమ ప్రాంతాన్ని తలపించేలా పెరిగాయిసచివాలయ ఉద్యోగులు కూడా ప్రతి ఒక్కరూ కనీసం రెండు మొక్కలు చెప్పున నా టి పరిరక్షి ంచాలిపరిశుభ్రతతతో పాటు పర్యా వరణ పరి రక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి.

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిని కలిసిన అనుబంధల నేతలు

బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బుచ్చినగరపాలక పం చాయితీలోని నూతనంగా ఎంపికైన వైసిపి అనుబంధ సంస్థల నేతలు శనివారం వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పూల బొక్కేను బహు కరిం చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మరియు నగర అధ్య క్షురాలు షేక్ షకిలాబేగం, కౌన్సిలర్ కంఠా అనంతమ్మ ,బిట్రగుంట ప్రమీలమ్మ, కోవూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మోర్ల జయంతి, ఎస్‌సెల్ మహిళా అధ్యక్షు రాలు బట్టా ప్రవల్లిక,యూత్ అధ్యక్షులు బట్టా విల్సన్, న గర అధ్యక్షులు షేక్.షాహుల్, కౌన్సిలర్ యానాదిరెడ్డి, బిట్ర గుంట రమేష్, కోడూరు మధుసూదన్‌రెడ్డి, ఇప్పగుం ట విజయ్‌బాస్కర్‌రెడ్డి,చింతపం చలపతి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, మోర్లభరత్,రాజ్‌కుమార్, సీని యర్ నాయకులు బాల శంకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీనివా సులురెడ్డి, ఇలియాజ్, కోడూరు మధుసూదన్‌రెడ్డి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

పోషణ బి-పడాయి , బి మూడు రోజుల శిక్షణ పూర్తి

బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ హైస్కూల్ పోషణ్ -బి, పడాయి-బి కార్యక్రమాన్ని మూడో రోజు సిడిపిఒ జ్యోతి సూ చనల మేరకు సూపర్‌వైజర్లు వి .శకుంతల, కె. ఉమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు శిక్షణ ఇచ్చారు. మాట్లాడుతు దివ్యాంగ పిల్లల కోసం అంగన్‌వాడీ వర్కర్ల ప్రోటోకాల్,స్కీనింగ్ టెస్టు,కేస్ స్టడి,గ్రూప్ డిస్కషన్ ఏలా చేసుకో వాలని వీడియో రూపంలో పూర్తి స్థాయిలో విశదీ కరించారు. గృహ సందర్శనలు 45 నిమిషాలు నిర్వహించాలని సంరక్షలకు శిక్షణ ఇవ్వడమైనది, పిల్లల పెంపకం ,పద్ధతులపై,సంరక్షణ పై సమూహిక రచ్చి నిర్వహించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లల అభ్యాసం, మదింపు సాధనా లపై చర్చి,జిసిఇఇ బలోపేతం చేయాలని చెప్ప డమైనది,అసెస్‌మెంట్‌కార్డుల గురించి చెప్పడం జరిగింది. పోస్టు టెస్టు పెట్టి వికలాంగు చట్టం 2016 గురించి తెలియజేశారు.సమాన హక్కులు కల్పించాలని ఆరోగ్యం ఆహారం విద్యా, ఉపాధీ కల్పించాలని సూచించారు. హబ్ అంగన్‌వాడీ సెంటర్‌ల గురించివివరించారు.అంగన్‌వాడీ కార్య కర్తలు పాల్గొన్నారు.మూడు రోజులు శిక్షణా తరగ తులుపూర్తి అయినట్లుసూపర్‌వైజర్లు తెలిపారు.

నేడు ప్రముఖుల రాక

వెంకటాచలం, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:నేడు వెంకటాచలం లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ లో దీపా వెంకట్ కుమారుడు రిసెప్షన్ వేడుకలకు ప్రము ఖులు హర్యానాగవర్నర్. నారాలోకేష్ మంత్రు లు, ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్ఎల్సీలు, జిల్లా లోని అధికారులు,నాయకులు హాజరుకానున్నారు.

స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్‌కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

ఆత్మకూరు, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ము ఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమానికి రూపకల్పన చేశా రన్నారు. అందులో భాగంగా ఆత్మకూరు పట్ట ణంలో శనివారం జరిగిన పలు కార్యక్రమాల్లో మం త్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతినెలలో 3వ శనివారాన్ని ఈస్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆకార్యాలయంలోని ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలి చ్చార న్నారు. ఇందులో భాగంగా ఆయా నియో జకవ ర్గాల్లో స్థానిక శాసనసభ్యులు ఈకార్యక్రమంలో పా ల్గొంటున్నారన్నారు. అధికారులు ఈకార్యక్రమంలో పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకొని చిత్త శుద్ధితో కార్యాలయాలను పరిశుభ్రంగా , ఆహ్లాదకర వాతావరణంలో ఉంచుకోవాలని ఆయన కోరారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అగ్రభాగాన నిలిపేందుకు అం దరూ భాగస్వామ్యం వహించాలన్నారు. పట్టణప్రాం తాల్లోని ప్రజలు, గ్రామీణప్రాంతాల్లోని ప్రజలు తమ ఇంటి ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. ఇళ్ళలోని వ్యర్థపదార్థాలను తడిచెత్త- పొడి చెత్త రూపంలో వేరుచేసి సంబంధిత మున్సిపల్, పంచాయతీ ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలిం చేందుకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమానికి సంబంధించి కొన్ని గృహాలకు వెళ్ళి వారి సరస రాలను పరిశీలించి హోం కంపోస్టింగ్‌పై అవగాహన కల్పించామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వేగవం తం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఎంతో ఘనచరిత్ర ఉన్న శ్రీఅలఘనాథస్వామి దేవ స్థానం లో కళ్యాణమండం నిర్మాణానికి 80లక్షల రూపాయలు అంచనాలతో ప్రణాళికను తయారు చేయగా వీటిలో 53.5లక్షల రూపాయలను రాష్ట్రా దేవాదాయ శాఖ తరపున తాను మంజూరు చేయించగా స్థానిక దేవస్థానం తరపున 26.5లక్షల రూపాయల నిధులను సమకూర్చి సుందరంగా కళ్యాణమండప నిర్మాణాన్ని తీర్చిదిద్దేందుకు శంఖుస్థాపన చేశామన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువయ్యాయన్నారు. వీటి నివారణకు రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించామన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలకు సంబంధించి ప్రచార స్టిక్కర్లను వాహనాలకు ఏర్పా టు చేసి ఆ వాహనాలను జెండా ఊపి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని విద్యార్థినిలు తమ దృష్టికి తెచ్చారన్నారు. అందుకు తాను తన సొంత నిధులతో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసి లాంచనంగా ప్రారంభించామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అంతకు ముందుకు ఆయన అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని, మున్సిపల్ కమీష నర్ గంగాప్రసాద్, ఆత్మకూరు పట్టణానికి చెందిన టిడిపి నాయకులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ శుభ్రత పాటించాలి

విడవలూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త మం దలం ఊటుకూరు జడ్పి హైస్కూల్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పరిశుభ్రత కార్యక్రమం ఎంపిడివో నగేష్ కు మారి శనివారం నిర్వ హించారు. ఆమె మా ట్లాడుతూ ప్రతి ఇంటిలో పరిస రాలు పరిశుభ్రత ఎలా పాటిస్తామో అలాగే ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలి అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.విద్యార్థిని విద్యా ర్థులచే మానవహారంచేసిన అనంతరం నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈవో పిఆర్డి మస్తాన్ ఖాన్, ఎంఆర్‌సి సురేష్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివా సమూర్తి, ప్రధాన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల అభివృద్ధికి నిధులు మంజూరు

కలువాయి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త మండలంలోని కలువాయి ,దాచూరుకు సంబందించి వసతి గృహాలకు నిధులు మంజూరు అయినట్లు పంచాయితీ రాజ్ ఏఇ జై రామిరెడ్డి తెలిపారు.కలువాయి ఎస్‌సి బాలుర వసతిగృహానికి14.25 లక్షలు ,బాలికల వసతిగృహానికి 20లక్షలు అదే విధంగా దాచూరు ఎస్‌సి బాలుర వసతిగృహానికి 30 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు.టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన తరువాత అభివృద్ధి పనులు ప్రారంభించనన్నుట్లు వారు తెలిపారు.

నేడు తోపుగుంటకు ఎమ్మెల్యే రాక

కలువాయి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రా మకృష్ణ నేడు తోపుగుంట అగ్రహారానికి రానున్నారని టిడిపి మండల అధ్య క్ష